జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలి

సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు నాగయ్య

మాట్లాడుతున్న సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు నాగయ్య

గజ్వేల్, డిసెంబర్ 2 : జిల్లాలోని సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక, చేర్యాల ప్రాంతాలను పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు నాగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గజ్వేల్‌లో నిర్వహిస్తున్న సీపీఎం జిల్లా మూడో మహాసభ ముగింపు సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడారు.

పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని, జిల్లాలో అనంతగిరి సాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ కాల్వ లు, ప్రాజెక్టులు, పరిశ్రమల పేరుతో భూము లు సేకరించనున్నారు. రైతులకు, నిర్వాసితులకు రావాల్సిన ప్యాకేజీలను ప్రభుత్వం వెంటనే ఇవ్వాలన్నారు. ప్రభుత్వం వెంటనే నిర్వాసితుల సమస్యలను పరిష్కరించడంలో చొరవ చూపాలని, జిల్లాలోని పరిశ్రమల్లో పని చేస్తు న్న కార్మికులకు కనీస వేతనాలు అమలుకు నోచుకోవడం లేదని ఉద్యోగ భద్రత లేదన్నారు. కార్మికులు, రైతాంగం, ఉపాధి కార్మికుల సమస్యల పరిష్కారానికి భవిష్యత్‌లో ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు. సీపీఎం రాష్ట్ర మహాసభలు సంగారెడ్డి జిల్లా కేంద్రం లో జనవరిలో జరుగుతాయని వాటిని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యు లు చుక్క రాములు, జి ల్లా కార్యదర్శి మల్లారెడ్డి, సీపీఎం నాయకులు శశిధర్, గోపాల్‌స్వామి, ఎల్లయ్య, భాస్కర్, సత్తిరెడ్డి, స్వామి, రంగారెడ్డి, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్

గజ్వేల్ : సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి

గజ్వేల్, డిసెంబర్ 2 : మండల పరిధిలోని టెంకంపేట గ్రామానికి రమేశ్‌కు రూ. 19,500, ములుగు మండలం సింగన్నగూడ గ్రామానికి చెందిన రాములుకు రూ. 33,000 సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరయ్యాయి. సోమవారం గజ్వేల్‌లోని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి ఆయన కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తిరుపతి, నర్సింహులు, కోటేశ్ తదితరులు పాల్గొన్నారు.

కొండపాకలో..

కొండపాక(కుకునూరుపల్లి), డిసెంబర్ 2 : సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరమని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ అన్నారు. అనారోగ్యంతో దవాఖానలో చికిత్స పొందిన కొండపాక మండలంలోని దుద్దెడకు చెందిన పుట్ట మల్లేశం లబ్ధిదారుడికి సోమవారం రూ.37,500 సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వైద్యం చేయించుకోలేని పరిస్థితుల్లో ఉన్న వారికి సీఎంఆర్ఎఫ్ వరమన్నారు. సీఎంఆర్ఎఫ్ నిధుల మంజూరునకు కృషి చేసిన మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్సీ యాదవరెడ్డిలకు లబ్ధిదారుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో చిక్కుడు భాను, పుట్ట చంద్రం, గాధగోని రాకేశ్‌గౌడ్, బస్వరాజ్ నవీన్ చందు, బాకీ నవీన్, పబ్బోజు శ్రీధర్, చిక్కుడు సాయికిరణ్, తిరుపతి, సాయి తదితరులు పాల్గొన్నారు.

శ్రమదానం

చేర్యాలలో పారిశుధ్య పనులు నిర్వహిస్తున్న చైర్‌పర్సన్

చేర్యాల, డిసెంబర్ 2 : మున్సిపల్ పాలకవర్గం, అధికారులు ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని వివిధ ప్రదేశాలతో పాటు చెరువు కట్ట వద్ద పారిశుధ్య పనులు చేపట్టారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపారాణిశ్రీధర్‌రెడ్డి, వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్‌రెడ్డి, కౌన్సిలర్లు ఆడెపు నరేందర్, పచ్చిమడ్ల సతీశ్, కో-ఆప్షన్ సభ్యులు ముస్త్యాల నాగేశ్వర్‌రావు, మున్సిపల్ కమిషనర్ నాగేందర్, మేనేజర్ ప్రభాకర్, సీనియర్ అసిస్టెంట్ కృష్ణ, మున్సిపాలిటీ వార్డు అధికారులు పాల్గొన్నారు.

రుణమాఫీ వందశాతం బూటకం

జగదేవ్‌పూర్, డిసెంబర్ 2: ప్రభుత్వం వంద శాతం రుణమాఫీ చేశామనడం బూటకమని సీపీఐ జిల్లా మాజీ కార్యదర్శి బట్టు దయానందరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా సోమవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 45 లక్షల మంది రైతులు రుణాలు తీసుకుంటే అందులో 25 లక్షమందికి మాఫీ చేసి మొత్తం రుణమాఫీ చేసినట్లు ప్రకటన చేయడం రైతులకు నిరాశకు మిగిల్చారన్నారు. ప్రభుత్వం పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. అనేక మంది రైతులు రూ.2 లక్షల పైన ఉన్న రుణాలు ఎవరికీ మాఫీ కాలేదన్నారు. ఎలాంటి కొర్రీలు పెట్టకుండా ప్రభుత్వం వెంటనే రూ.2 లక్షల రుణమాఫీ చేయాలన్నారు. నియోజకవర్గ ఇన్‌చార్జి శివలింగ కృష్ణ, నర్సింహారెడ్డి, భిక్షపతి, రాజేశం, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులను అభినందిస్తున్న ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు

చేర్యాల, డిసెంబర్ 2 : ఇటీవల జనవిజ్ఞాన వేదిక నిర్వహించిన జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబురాల్లో మండలంలోని ముస్త్యాల గ్రామ ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ చూపించి బహుమతులు సాధించారు. పాఠశాలకు చెందిన ఎన్.స్నేహ (8వ), ఎం.భువనతేజ(9వ),జి.లోకేశ్ (10 వ తరగతి) పోటీల్లో ప్రతిభ చూపించి జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి సాధించారు. మండల స్థాయిలో తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో విద్యార్థులు ఆర్.రాహుల్, ఏ.వైష్ణవి, ఎస్.నందిని ప్రతిభ చూపించి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. బహుమతి సాధించిన విద్యార్థులతో పాటు జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ జినుగు భిక్షం, వైస్ ప్రిన్సిపాల్ నరేందర్‌రెడ్డి, ప్రతాప్, ప్రణీత, గణిత ఉపాధ్యాయులు వై.చైతన్య, ఐ.ఉమాదేవి, వేణు ప్రసాద్ తదితరులు అభినందించారు.

ఉద్యోగాలు సాధించిన విద్యార్థికి సన్మానం

రోహిత్‌ను సత్కరిస్తున్న అధ్యాపకులు

సిద్దిపేట టౌన్, డిసెంబర్ 2 : ఎంఏ తెలుగు చదువుతూ మూడు ఉద్యోగాలు సాధించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి గడ్డమీది రోహిత్‌ను తెలుగు విభాగం సోమవారం ఆత్మీయంగా సన్మానించింది. ఈ సందర్భంగా తెలుగు విభాగాధిపతి డాక్టర్ మట్టా సంపత్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రోహిత్ ఎంఏ తెలుగు చదువుకుంటూ జేఆర్ఎఫ్, ఎస్ఈటీలతో పాటు డీఎస్సీ ఉద్యోగాలను కైవసం చేసుకున్నాడు. ప్రస్తుతం రాజన్న సిరిసిల్ల జిల్లా మానాల ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా బాధ్యతలు చేపట్టాడు. అధ్యాపకులు వెంకటరమణ, చక్రహరి, సంపత్‌కుమార్, నరేష్, శైలజ, రామస్వామి, నర్సింహులు, పీజీ విద్యార్థులు పాల్గొన్నారు.

సిద్దిపేటకు వచ్చి వినతులు స్వీకరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న మాల మహానాడు నాయకులు

సిద్దిపేట టౌన్,డిసెంబర్ 2 : తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఎస్సీ వర్గీకరణ ఏకసభ్య కమిషన్ చైర్మన్ షమీమ్ అక్తర్ సంగారెడ్డిలో వినతులు స్వీకరించి అభిప్రాయాలను తీసుకోవడం సబబు కాదు.. సిద్దిపేట వచ్చి వినతులు స్వీకరించాలని మాల మహానాడు నేతలు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రం సిద్దిపేట మాలమహానాడు కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో నేతలు గుడిమల్ల సత్తయ్య కొదాది శ్రీనివాస్ మాట్లాడారు. ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని కమిషన్ చైర్మన్ సిద్దిపేట జిల్లాకు వచ్చి 59 షెడ్యూల్డ్ కులాల అభిప్రాయాలను తెలుసుకునేలా చూడాలని డిమాండ్ చేశారు.

సంకల్పం గొప్పది..

యాదవరెడ్డిని సత్కరిస్తున్న జర్నలిస్టులు

సిద్దిపేట టౌన్,డిసెంబర్ 2 : సంకల్పంతో అన్ని సాధించవచ్చు అని జర్నలిస్టు సంఘం జిల్లా అధ్యక్షుడు రంగాచారి అన్నారు. సీనియర్ జర్నలిస్టు యాదవరెడ్డి 60 ఏండ్ల వయస్సులో శబరిమాలైకి పాదయాత్రగా వెళ్లి తిరిగి సోమవారం సిద్దిపేటకు చేరుకున్నారు.ఈ సందర్భంగా యాదవరెడ్డికి జర్నలిస్టు నేతలు ఘనంగా స్వాగతం పలికి ప్రెస్‌క్లబ్‌లో సత్కరించారు. జర్నలిస్టులు రాజిరెడ్డి,అశోక్, రాజు,పాండు, మైసారెడ్డి, సంజీవరెడ్డి,వెంకట్, భాస్కర్, మురళీకృష్ణ,నరేశ్, శ్రీనివాస్,వెంకటరమణరెడ్డి, చందు,జనార్ధన్ తదితరులు ఉన్నారు.

పొద్దు తిరుగుడు సాగుపై శాస్త్రవేత్తల ప్రదర్శన

రైతులకు పొద్దుతిరుగుడు విత్తనాలు అందజేస్తున్న శాస్త్రవేత్తలు

అక్కన్నపేట, డిసెంబర్ 2 : మండలంలోని చౌటకుంట తండాలో సోమవారం పొద్దు తిరుగుడు సాగులో వరి అవశేషాల యాజమాన్యంపై ప్రదర్శన జరిగింది. తోర్నాల వ్యవసాయ పరిశోధన కేంద్రానికి చెందిన ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ శ్రీదేవి పొద్దు తిరుగుడు సాగులో వరి అవశేషాలను కలియ దున్నడం వల్ల కలిగే లాభాల గురించి రైతులకు వివరించారు. అనంతరం రైతులకు ఉచితంగా పొద్దుతిరుగుడు విత్తనాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ శ్వేత, ఏఈవో శ్రీలత ఉన్నారు.

కరాటే పోటీల్లో నర్సింహులుకు గోల్డ్ మెడల్

నిర్వాహకుల నుంచి గోల్డ్ మెడల్, ప్రశంసాపత్రం అందుకుంటున్న నర్సింహులు

కొండపాక (కుకునూరుపల్లి), డిసెంబర్ 2 : మహారాష్ట్రలోని పుణేలో జరిగిన 27వ బికినవ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ జాతీయ కరాటే చాంపియన్‌షిప్ పోటీల్లో నర్సింహులు, సీనియర్ బ్లాక్ బెల్ట్ కటా విభాగంలో గోల్డ్ మెడల్ సాధించారు. సిద్దిపేట జిల్లా కొండపాక మండలంలోని దుద్దెడకు చెందిన నర్సింహులు గోల్డ్ మెడల్ సాధించడంపై గ్రాండ్ మాస్టర్ శ్రీనివాసన్ అభినందించారు.

అధికారులు ప్రత్యేక చొరవ చూపాలి

జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్

ప్రజావాణిలో అర్జీలు స్వీకరిస్తున్న సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్

సిద్దిపేట కలెక్టరేట్, డిసెంబర్ 2: సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ ఆదేశించారు. సోమవారం సిద్దిపేట సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజావాణి నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి ఆయన దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు వస్తారన్నారు. అధికారులుశాఖల వారీగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. భూ సంబంధిత, ఇండ్లు, ఆసరా పింఛన్లపై 74 దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌వో నాగరాజమ్మ, డీఆర్డీవో జయదేవ్ ఆర్య, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

శుభ్రత పాటిస్తూ వంట చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి

కొండపాక (కుకునూరుపల్లి), డిసెంబర్ 2 : శుభ్రత పాటిస్తూ వంట చేయాలని జిల్లా విద్యాధికారి ఎల్లంకి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం కొండపాక మండల కేంద్రంలో మండల స్థాయి ప్రధానోపాధ్యాయులు, మధ్యాహ్న భోజన కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీఈవో శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి రోజు భోజనం వండే ముందు కిచెన్ షెడ్ పరిసరాలను శుభ్రం చేయాలన్నారు. వంట వండే పాత్రలను వేడి నీటితో కడగాలన్నారు. బియ్యాన్ని పరిశుభ్రంగా చేసిన తర్వాతనే వంటకు ఉపయోగించాలని, పురుగులు, పుచ్చిపోయిన వాటిని వాడకూడదన్నారు. వంట నూనె, ఉప్పు, పసుపు, కారం తదితర వస్తువులు నాణ్యమైన వాటిని మాత్రమే ఉపయోగించాలన్నారు. తహసీల్దార్ దిలీప్‌నాయక్, ఎంఈవో పి.శ్రీనివాస్‌రెడ్డి, ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మధ్యాహ్న భోజన కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు వీల్‌చైర్ అందజేత

వీల్‌చైర్ ను అందజేస్తున్న ట్రస్ట్ ప్రతినిధులు

సిద్దిపేట టౌన్, డిసెంబర్ 2 : దివ్యాంగుల ఉపయోగార్థం హైదరాబాద్‌కు చెందిన కేరింగ్ హ్యాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు సయ్యద్ అబ్దుల్ వసీ, వాజీద్ వీల్‌చైర్‌ను జిల్లా న్యాయసేవాధికార సంస్థకు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా వారిని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయిర మాదేవి ప్రత్యేకంగా అభినందించారు. ట్రస్ట్ నుంచి అవసరమైన వారికి సాయం అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.

మందుబాబులకు జరిమానా

సిద్దిపేట టౌన్, డిసెంబర్ 2 : మద్యం తాగి వాహనాలు నడిపిన మందు బాబులకు సిద్దిపేట న్యాయస్థానం సోమవారం జరిమానా విధిస్తూ తీర్పునిచ్చింది. సిద్దిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్ వివరాల ప్రకారం.. ట్రాఫిక్ సర్కిల్ పరిధిలోని నర్సాపూర్, ఎంపీడీవో చౌరస్తాలతో రాజీవ్‌రహదారిపై పోలీస్ సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 18 మంది మందు బాబులను పట్టుకున్నామన్నారు. ఈ మేరకు సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు ముందు హాజరు పరిచారు. విచారణ జరిపిన న్యాయమూర్తి వాహనదారులకు రూ. 25 వేల జరిమానా విధించారు.

కానిస్టేబుల్‌కు సన్మానం

సన్మానిస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులు

జగదేవ్‌పూర్, డిసెంబర్ 2 : జగదేవ్‌పూర్ గ్రామానికి చెందిన సందీప్‌రెడ్డి ఇటీవల ఆర్థిక సమస్యలతో తీవ్ర మనస్తాపంతో ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డారు. ఇంట్లో ఉరేసుకున్న విషయం తెలుసుకున్న కానిస్టేబుల్ లింగం హుటాహుటిన సందీప్‌రెడ్డి ఇంటికి వెళ్లి తాడుతో వేలాడుతున్న యువకుడిని కిందకు దింపి సీపీఆర్ చేసి ఊపిరి పోశారు. విషయం తెలుసుకున్న ముదిరాజ్ సంఘం మండల కమిటీ నాయకులు ప్రాణాలు కాపాడిన లింగంను సన్మానించారు. సంఘం అధ్యక్షులు రాజు, నరేశ్, బలరాం, నర్సింహులు, కరుణాకర్, జయమ్మ ఉన్నారు.

వీఆర్ఏ వారసుల ధర్నా

సిద్దిపేట కలెక్టరేట్, డిసెంబర్ 2: 61 సంవత్సరాలు పైబడిన వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని వీఆర్ఏ వారసుల సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు గుడుమల్ల రాజలింగం డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి, అనంతరం వినతి పత్రం అందజేశారు. వీఆర్ఏల స్థానంలో వారి వారసులకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న వీఆర్ఏల వారసులు

కాంట ఎక్కిన ఎడ్ల బండి..!

మిల్లు వద్ద పత్తితో కాంట ఎక్కిన ఎడ్ల బండిని తూకం వేస్తున్న సిబ్బంది

రాయపోల్, డిసెంబర్ 2 : గ్రామాల్లో రోజు రోజుకూ పశు సంపద తగ్గడంతోపాటు, ఎడ్ల బండ్లు సైతం మూలకు పడుతున్నా యి. వ్యవసాయ పనులకు, దుక్కులు దున్నటకు ట్రాక్టర్‌లనే వాడుతున్నారు. సోమవారం దౌల్తాబాద్ మండలంలోని ముబారాస్‌పూర్ పత్తి మిల్లు వద్ద కనిపించిన ఓ దృశ్యం అందరిని ఆశ్చర్యపరిచింది. దౌల్తాబాద్ మండలంలోని శౌరీపూర్ గ్రామానికి చెందిన నక్క భిక్షపతి తన చేనులో పండించిన పత్తిని విక్రయించడానికి ఎడ్ల బండిపై తీసుకువిచ్చ ధర్మ కాంటపై తూకం వేయడానికి తీసుకురావడంతో అక్కడ ఉన్న వారందరూ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఆనాటి గుర్తులను అక్కడి రైతులు చర్చించుకోవడం కనిపించింది.

సీసీఐకి పోటెత్తిన పత్తి..

దౌల్తాబాద్ మండలంలోని ముబారాస్‌పూర్ పత్తి మిల్లుకు సోమవారం సీసీఐకి పత్తి విక్రయించడానికి వివిధ గ్రామాల నుంచి రైతులు పెద్ద సంఖ్యలో వాహనాల్లో పత్తిని తీసుకురావడంతో హైమద్‌నగర్ గ్రామం వరకు వాహనాలు నిలిచిపోయాయి. శని వారం, ఆదివారం సీసీఐ సెలవు ఉండడంతో సోమవారం భారీ సంఖ్యలో పత్తిని విక్రయించేందుకు రైతులు పత్తి మిల్లుకు చేరుకున్నారు. గంటల తరబడి నిరిక్షణకు గురిచేయడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

గిరిజన రైతు ఆత్మహత్య

బాలునాయక్ (ఫైల్)

అక్కన్నపేట, డిసెంబర్ 2: మండలంలోని మల్‌చెర్వుతండా గ్రామ పంచాయతీ పరిధిలోని దుబ్బాతండాకు చెందిన భానోతు బాలునాయక్(48) గిరిజన రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు, బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. తండాకు చెందిన బాలునాయక్-సుగుణ దంపతులకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. రెండు ఎకరాల భూమిలో వరి పంట సాగు చేయగా, అశించిన దిగుబడి రాలేదన్నారు. కేవలం పంట ద్వారా రూ. 30 వేలు వచ్చాయన్నారు. మరో రెండు నెలల్లో కుమార్తె వివా హం చేసేందుకు సిద్ధమయ్యాడు. కూతురు పెండ్లికి అప్పు పుట్టకపోవడంతో మానసికంగా కుంగిపోయాడు. శనివారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు గమనించి దవాఖానకు తీసుకెళ్లేందు కు 108 అంబులెన్స్‌కు ఫోన్ చేశారు. దారి సరిగా లేకపోవడంతో అంబులెన్స్ తండాకు రాలేకపోయిందన్నారు. ద్విచక్ర వాహనంపై బాలునాయక్‌ను దవాఖానకు తీసుకెళ్తుండగా మధ్యలో అంబులెన్స్‌లోకి ఎక్కించారు. హుస్నాబాద్ ప్రభుత్వ దవాఖానకు తీసుకెళ్లి వైద్య చికిత్సలు అందిస్తుండగా బాలునాయక్ మృతి చెందాడు. ఆదివారం రాత్రి అంత్యక్రియలు నిర్వహించారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఈ ఘటనపై కేసు నమోదు అయ్యిందని ఎస్సై విజయభాస్కర్ తెలిపారు. ఈ విషయం ఆలస్యంగా సోమవారం వెలుగులోకి వచ్చింది.

విద్యాభివృద్ధికి కృషి అభినందనీయం

విద్యార్థినికి స్టడీ మెటీరియల్ అందజేస్తున్న స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు

కొండపాక(కుకునూరుపల్లి), డిసెంబర్ 2 : ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి అభినందనీయమని కొండపాక మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ యజ్ఞశ్రీ అన్నారు. సోమవారం దుద్దెడ గ్రామానికి చెందిన లీడ్ లైఫ్ హ్యాపీలీ సంస్థ వ్యవస్థాపకుడు కోణం శ్రీకాంత్ మిత్ర బృందం 6,7, 8 తరగతుల విద్యార్థులకు దుద్దెడ జాగృతి ఫ్రెండ్స్, పాత్రికేయుడు వడ్ల కొండ శ్రీనివాస్‌తో కలిసి పాథ్ పైండర్ స్టడీ మెటీరియల్ అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ యజ్ఞశ్రీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పలు పోటీ పరీక్షలను నిర్వహిస్తూ విద్యార్థులకు ఉపయోగపడే పుస్తకాలను అందించడం లీడ్ లైఫ్ హ్యాపీలీ స్వచ్ఛంద సంస్థ వారి నిస్వార్థ సేవలకు తార్కాణం అని పేర్కొన్నారు. లీడ్ లైఫ్ హ్యాపీలీ స్వచ్ఛంద సంస్థ ఆర్గనైజర్ పంజా రమేశ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

ఆకస్మిక తనిఖీ

దుబ్బాక కస్తూర్భా పాఠశాలను తనిఖీ చేస్తున్న మండల ప్రత్యేకాధికారి తనూజ

దుబ్బాక, డిసెంబర్ 2 : దుబ్బాక కస్తూర్బా (కేజీబీవీ) పాఠశాలను సోమవారం సాయంత్రం దుబ్బాక మండల ప్రత్యేకాధికారి (జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి) తనూజ ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న విద్యతోపాటు భోజనం తదితర వాటిని తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రిన్సిపాల్‌కు ఆమె సూచించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో భాస్కరాశర్మ, ఎంఈవో ప్రభుదాస్ తదితరులు ఉన్నారు.

పట్టపగలు చోరీ

చేర్యాల, డిసెంబర్ 2 : తాళం వేసిన ఇంట్లో దొంగలు పడి 4 తులాల బంగారు పుస్తెలతాడు, రూ. లక్ష నగదు ఎత్తుకెళ్లిన ఘటన చేర్యాల పట్టణంలోని రోళ్లబండ కాలనీలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చేర్యాల పట్టణంలోని రోళ్లబండ కాలనీకి చెందిన కొమ్మురాజుల రాజు ఇంటికి తాళం వేసి వ్యవసాయ బావి వద్దకు వెళ్లాడు. వ్యవసాయ బావి వద్ద పనులు ముగించుకొని తిరిగి వచ్చేవరకు ఇంటి తలుపులు తీసిఉండటంతో ఇంట్లోకి వెళ్లిన రాజుకు చిందరవందరగా పడి ఉన్న వస్తువులు కనబడటంతో అనుమానం వచ్చి దాచిన బంగారు పుస్తె లతాడు, రూ.లక్ష నగ దు చూసే సరికి కనిపించలేదు. పోలీసులకు సమాచారం అందించారు. దీంతో చేర్యాల సీఐ ఎల్.శ్రీను, ఎస్సై నరేశ్ సంఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు.

'మల్లన్న' ఆలయంలో గోపూజ

గంగరేగు చెట్టు వద్ద గోపూజ చేస్తున్న అర్చకులు, సిబ్బంది

చేర్యాల, డిసెంబర్ 2 : కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయంలో దేవాదాయశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి ఆలయంలో అర్చకులు స్వామి వారికి రుద్రాభిషేకం, లిల సహస్ర నామ పారాయణం, గంగరేగు చెట్టు వద్ద గోపూజ, మహాగణపతి పూజ, వేద పారాయణం, మహా మంగళహారతి, మం త్రపుష్ప సమర్పణ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గణపురం జడ్పీ పాఠశాలకు సీసీ కెమెరాల బహూకరణ



పాఠశాలలో సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న మాజీ సర్పంచ్ అక్కం స్వామి

తొగుట, డిసెంబర్ 2 : తొగుట మండల పరిధిలోని గణపురం జడ్పీ పాఠశాలకు గ్రామ మాజీ సర్పంచ్ అక్కం స్వామి సీసీ కెమెరాల ఏర్పాటుకు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో నాలుగు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అక్కం స్వామి, హెచ్ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వార్డుల వారీగా పోలింగ్ బూతుల ఏర్పాటు

చేర్యాల, డిసెంబర్ 2 : గ్రామ పంచాయతీల్లోని వార్డుల వారీగా పోలింగ్ బూతులు ఏర్పాటు చేసేందుకు కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో మహబూబ్ అలీ కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీల్లోని వార్డుల్లో సరాసరి 650 ఓటర్లు ఉండే విధంగా పోలింగ్ బూతుల ముసాయిదా తయారు చేయాలని ఎంపీడీవో కార్యదర్శులకు సూచించారు. ఈ నెల 10 నుంచి 12 తేదీ వరకు మండల స్థాయిలో నిర్వహించే సీఎం కప్ వివరాలను వెల్లడించారు. అనంతరం ఉపాధిహామీ పథకంలో చేపడుతున్న పనులు తదితర వాటిని వివరించారు. ఎంఈవో ఆర్.కిష్టయ్య, ఏపీవో మంజుల పాల్గొన్నారు.

మానవహక్కుల సహాయకార్యదర్శిగా సంపత్

హుస్నాబాద్‌టౌన్, డిసెంబర్ 2 : మానవ హక్కులవేదిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా సహాయకార్యదర్శిగా హుస్నాబాద్‌కు చెందిన కవి, రచయిత ముక్కెర సంపత్‌ను నియమించినట్లు సోమవారం మానవహక్కుల వేదికజిల్లా అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మధు తెలిపారు. సమాజంలో జరుగుతున్న హక్కుల ఉల్లంఘనను అరికట్టుటకు కృషి చేయాలని వారు